క్లుప్తంగా

ఉమాగిరిలో శాంతిహోమం



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

మందస: జిల్లుండ పంచాయతీ ఉమాగిరిలో మంగళవారం శాంతిహోమాన్ని నిర్వహించారు. చండేశ్వర ఆలయంలో నిర్మించిన భవానీ సన్నిధానంలో దుర్గాభవానీ దీక్షాధారులు ఆధ్వర్యంలో అర్చకుడు కొమ్మాజోస్యుల రామకృష్ణపంతులు హోమాన్ని చేశారు. భక్తి, శ్రద్ధలతో జరిగిన శాంతిహోమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను నిర్వాహకులు అందించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన జరిగింది.

మందసను కరువు మండలంగా ప్రకటించాలి

మందస: మందస మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని బీజేపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు ప్రధాన మన్మథరావు కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. వర్షాభావంతో రైతులు నష్టపోతున్నారన్నారు. వరుణుడు కరుణించకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు.

యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ



వాలీబాల్ కిట్లు అందజేస్తున్న దృశ్యం

మందస: కొంకడాపుట్టి పంచాయతీ కుల్లోగాం గ్రామానికి చెందిన గిరిజన యువకులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సచివాలయం కన్వీనర్ నాగేశ్వర జయరాం వాలీబాల్ కిట్లను మంగళవారం అందజేశారు. విజయదశమి సందర్భంగా మంచి కార్యక్రమం చేస్తున్నట్టు జయరాం చెప్పారు. గిరిజన యువత క్రీడల్లో మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఉప సర్పంచ్ సవర సీమెన్, రాముడు, శంకర్, అగ్గన్న శివ, కిరణ్, విఘ్నేశ్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ పలాస అధికార ప్రతినిధిగా బమ్మిడి



దుర్యోధనరావు

పలాస: పలాస మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా చినంచల ఎంపీటీసీ సభ్యుడు బమ్మిడి దుర్యోధనరావును అధిష్ఠానం నియమించింది. ఈ విషయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు పైల చిట్టిబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి సీదిరి అప్పలరాజు ఆదేశాల మేరకు దుర్యోధనరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు పేర్కొన్నారు. బమ్మిడి నియామకంపై ఎంపీపీ ఉంగ ప్రవీణ, పార్టీ నాయకుడు సాయికృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

పోలీసు అమరవీరులను స్మరించుకోవాలి

కంచిలి: పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి పౌరుడు స్మరించుకోవాలని వక్తలు పేర్కొన్నారు. మండల కేంద్రం కంచిలి మెయిన్‌రోడ్డులో పోలీసు అమరవీరుల సంస్మరణ ర్యాలీని స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బందితోపాటు ఆటో యూనియన్ సభ్యులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ



సచివాలయాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రామారావు తదితరులు

కంచిలి: బూరగాం గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు మంగళవారం సాయంత్రం సందర్శించారు. ఈ నెల 26వ తేదీన ఇచ్ఛాపురం నుంచి సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా కొన్ని గ్రామసచివాలయాలను బస్సు యాత్రలో పాల్గొనే మంత్రులు పరిశీలించనున్నారని ఎమ్మెల్సీ తెలిపారు. ఇందుకోసం ముందుగా ఆయా సచివాలయాల పరిస్థితిని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. పరిశీలనలో ఇచ్ఛాపురం ఏఎంసీ అధ్యక్షుడు నూతలపాటి బాబూరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, తడక జోగారావు, బూరగాం, మడ్డు వెంకటరావు, మద్దిలి భీమారావు, మాస్టీల మన్మథరావు ఉన్నారు.

దుర్గమ్మకు ఘనంగా పూజలు

విజయదశమి సందర్భంగా దుర్గాదేవికి భక్తులు ఘనంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సోమ, మంగళవారాల్లో వాహన, ఆయుధ పూజలు చేశారు. కొంత మంది కొత్తగా దుకాణాలను ప్రారంభించారు. నవరాత్రులు ముగింపు సందర్భంగా అమ్మవారికి రకరకాల నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.




టెక్కలి గ్రామదేవత కిల్లిపోలమ్మ ఆలయంలో భక్తుల పూజలు



టెక్కలి: దుర్గామల్లేశ్వర ఆలయం వద్ద పూజల కోసం ఉంచిన వాహనాలు



పలాస: మామిడిపల్లిలో అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు



ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచిలో పూజలందుకున్న సరస్వతీదేవి



కంచిలి: పూజలందుకున్న కంచిలిలోని కంచమ్మతల్లి అమ్మవారు



కాశీబుగ్గ: చిన్నబ్రాహ్మణవీధిలో పూజలందుకున్న కంచికామాక్షి



కవిటి: ప్రగడపుట్టుగలో సామూహిక పూజల్లో వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు



ఇచ్ఛాపురం గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో విజయదశమి పూజలు



కాశీబుగ్గ: హైవే సమీపంలో ప్రసాదం పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు బిరాటి వల్లభ



సోంపేట: లక్కవరంలో సరస్వతి దేవి మండపంలో పూజలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



సోంపేట: సోమపోలమాంబ దేవాలయం వద్ద హోమం

సాధికార యాత్రను విజయవంతం చేద్దాం



స్థలపరిశీలన చేస్తున్న అప్పిరెడ్డి, సాయిరాజ్, రామారావు తదితరులు

- ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం నుంచి ఈ నెల 26వ తేదీన ప్రారంభంకానున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేద్దామని యాత్ర పరిశీలకులు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. యాత్ర ఏర్పాట్లు పరిశీలనకు మంగళవారం ఇచ్ఛాపురం వచ్చారు. ఈ క్రమంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, స్థానికసంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావు, ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ప్రారంభమయ్యే యాత్రకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమానికి ఎటువంటి లోటుపాట్లు జరుగకుండా నాయకులు, కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అనంతరం బహిరంగసభ ఏర్పాటుకు బస్టాండ్ కూడలిలో స్థలాన్ని పార్టీ నేతలతో కలసి పరిశీలించారు. సమావేశంలో నరత్నాల ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ లక్ష్మణ్‌మూర్తి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, ముఖ్యనేతలు పిలక సంతోష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు బి.ప్రకాశరావుపట్నాయక్, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన ఢిల్లీ పాల్గొన్నారు.

వాసుదేవుని సన్నిధిలో శమీ పూజలు

మందస: శరన్నవరాత్రుల ఉత్సవాలను మందస పట్టణంలోని వాసుదేవస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి వైభవంగా వేదపండితులు, అర్చకులు నిర్వహించారు. సమీ పూజల్లో భక్తులు అధికంగా పాల్గొన్నారు. రాజ్యలక్ష్మి అమ్మవారిని దేవీఅవతారంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఆయుధపూజ చేసి చెడుపై మంచి విజయానికి సూచికగా ప్రత్యేక కార్యక్రమాలు జరిపారు. రాజ్యలక్ష్మి అమ్మవారు దేవీగా.. ధనుస్సుధారణిగా శత్రు సంహార ఘటాన్ని భక్తులకు కళ్లకు కట్టినట్టు వివరించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.



ధనస్సుధారిణిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

ప్రభుత్వ వాహనాలకు పూజలు



సున్నాడలో బియ్యం సరఫరా చేసే వాహనాన్ని నీటితో కడుగుతున్న సిబ్బంది



పలాస 108 వాహనానికి పూజలు చేస్తున్న సిబ్బంది

కాశీబుగ్గ: దసరా పర్వదినం సందర్భంగా వాహన పూజలు చేస్తే ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా క్షేమంగా ఉంటారనే నమ్మకం అందరిలో ఉంది. అందుకే వాహనాలను దసరా సందర్భంగా శుభ్రం చేసి దుర్గాదేవి ఫొటోలన పెట్టి పూజలు చేయడం ఆనవాయితీ. ప్రభుత్వ వాహనాలను నడిపే డ్రైవర్లు కూడా తమ సొంత వాహనంగా భావించి పూజలు చేయడం మండలంలో కనిపించింది. వాహనాలను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బస్సు యాత్రపై సమావేశం



సమావేశంలో పార్టీ శ్రేణులు

సోంపేట: ఇచ్ఛాపురం నుంచి ఈ నెల 26న ప్రారంభం కానున్న సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం కోసం వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సమావేశమై చర్చించారు. పాలవలస గ్రామంలో నిర్వహించిన సమావేశంలో బేసిరామచంద్రాపురం, పాలవలస, రుషికుద్ద, ఎం.జీపురం పంచాయతీల నాయకులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు బుద్దాన శ్రీకృష్ణ, ఎస్.హరీష్, ఎం.శంకరరావు, డి.ఢిల్లీరావు, కె.కామేశ్వరరావు, ఎస్.రాజు ఉన్నారు.

ఐక్యమత్యానికి ఉత్సవాలు ప్రతీక

- మంత్రి సీదిరి అప్పలరాజు



కోయదాన్స్‌తో అలరిస్తున్న యువకులు

వజ్రపుకొత్తూరు రూరల్: ఐక్యమత్యానికి గ్రామ దేవత ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. కిడిసింగి గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న గ్రామ దేవత ఉమామహేశ్వరి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని మంగళవారం దర్శించుకుని పూజలు చేశారు. ఎంతో సందడిగా జరిగిన ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. యువకులు సైతం పలు వేషాలు, నృత్యాలతో అలరించారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం



సాయాన్ని అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఇచ్ఛాపురం రూరల్: తమతో చదువుకున్న చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో మృతి చెందడంతో తోటి స్నేహితుల్లో విషాదం అలముకుంది. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉంటూ అర్ధాంతరంగా తనువు చాలించిన అతని కుటుంబానికి అండగా నిలబడేందుకు పూనుకున్నారు. ఇన్నేసుపేట (లొండపుట్టుగ) గ్రామానికి చెందిన దేవేంధర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాజపురం ఉన్నత పాఠశాలకు చెందిన 2005 సంవత్సరం బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.19,500 సేకరించారు. ఈ మొత్తాన్ని మృతిని కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేసి అండగా నిలిచారు.

భయపెట్టిన పొగ!



కిడ్నీ ఆస్పత్రి సమీపంలో కమ్ముకున్న పొగ

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ జంట పట్టణాల పరిధిలోని ప్రజలు మంగళవారం సాయంత్రం తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇండస్ట్రియల్ ఏరియాలోని ఓ పరిశ్రమంలో చేలరేగిన మంటల కారణంగా దట్టమైన పొగకమ్ముకుంది. దీంతో ఏం జరుగుతుందోనని ఆందోళన చెందారు. పరిశ్రమలోని గోనె సంచుల వ్యర్థాలకు అంటుకున్న మంటలు పక్కనే ఉన్న జీడితొక్కకు వ్యాపించడంతో పొగ వ్యాపించినట్టు తెలుసుకొని ఊపిరి పీల్చుకున్నారు.

సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలి

- నవరత్నపథకాల అమలు కమిటీ వైస్ చైర్మన్ నారాయణమూర్తి, ఎమ్మెల్సీ రామారావు



మాట్లాడుతున్న నారాయణమూర్తి

కవిటి: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల గౌరవాన్ని ఇనుమడించేలా ఈ నెల 26న ఇచ్ఛాపురంలో ప్రారంభించనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేసేందుకు అందరూ కృషిచేయాలని నవరత్న పథకాల అమలు కమిటీ వైస్ చైర్మన్ నారాయణమూర్తి, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. కవిటిలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నాలుగున్నరేళ్లలో ఆయా సామాజికవర్గాలకు రాజకీయంగా, సామాజికంగా కల్పించిన ప్రాధాన్యతను తెలియజెప్పేలా రాష్ట్రానికి ఈశాన్య భాగంలో ఉన్న ఇచ్ఛాపురం నుంచి తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రను 40 వేల మంది పార్టీ శ్రేణులతో విజయవంతం చేసే దిశగా అందరూ సమష్టిగా ముందుకు సాగాలన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కె.ప్రకాష్, నాయకులు ఎస్.శ్యాంప్రసాద్‌రెడ్డి, దుక్క లోకేశ్వరరెడ్డి, కర్రి గోపయ్య, దేవరాజ్ సాహూ, వై.నీలయ్య, పి.లక్ష్మణరావు, పి.నీలాచలం, పి.శేఖర్, వై.అశోక్, పీఎం తిలక్, బి.రమణమూర్తి, బి.నాగు, పి.జయరావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలు ఆచరణీయం

మందస:

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారతవని దిక్సూచి అని పలువురు వక్తలు అన్నారు. మూలిపాడు గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ వార్షికోత్సవం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సర్పంచ్ గుసిరి వెంకటరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. సర్పంచ్ వెంకటరావు, రైల్వే ఇంజినీర్ తెంబ నారాయణరావు మాట్లాడుతూ.. అంబేడ్కర్ మహనీయుడని, ఆయన మార్గం అనుసరణీయమన్నారు. అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతిఙ్కరూ కృషి చేయాలన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెంబ మురళీకృష్ణ, నగిరి విశ్వనాథం, తెంబ పద్మశ్రీ, తెంబ జానకిరావు, దమయంతి, కలిగాన ప్రశాంత్(ప్రవీణ్), నగిరి నారాయణరావు, అభిరాం, రాజేష్, భైరాగి పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

జిల్లాస్థాయి నృత్యపోటీల విజేత తేలుకుంచి

సోంపేట: డొంకలూరు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా నిర్వహించిన నృత్యపోటీల్లో తేలుకుంచి గ్రామం విజేతగా నిలిచింది. గ్రూప్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వరుసగా తేలుకుంచి, గిరిసాల, పలాస దక్కించుకున్నాయి. నిర్వాహకులు విజేతలకు బహుమతులు అందజేశారు. సోలో విభాగంలో మొదటి మూడు స్థానాల్లో ముకుల్ (టెక్కలి), వేణు (ఇచ్ఛాపురం), జగన్ (సోంపేట) నిలిచారు. కార్యక్రమంలో యువజన సంఘ ప్రతినిధులు డి.చంద్రశేఖర్, ఎం.సిసింద్రీ, కార్తీక్ ఉన్నారు.

విశ్రాంత గ్రంథాలయాధికారి మృతికి సంతాపం

టెక్కలి: పట్టణానికి చెందిన విశ్రాంత గ్రంథాలయాధికారి సత్తారు రామారావు అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. ఈయన మృతిపై జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు తమిరె వైకుంఠరావు, గ్రంథాలయ సిబ్బంది సంతాపం తెలియజేశారు.